## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.24.11.2017.**

**<u>అల్యూమినియం కరెంటు వైరు చుట్టలు దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితులు అరెస్ట్</u>**

***వారి వద్దనుండి రూ.9 వేలు విలువ చేసే 60 కిలోల అల్యూమినియం కరెంటు వైరు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసువారు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడం పాత నేరస్తులు, జైలునుండి విడుదల అయిన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధి, ఈడుపుగల్లు, విజయ స్పినింగ్ మిల్లు వద్ద ఉన్నటువంటి అల్యూమినియం కరెంటు వైరును దొంగిలించిన ముగ్గురు నిందితులను ది.24.11.17న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచరం మేరకు వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.9 వేలు విలువ చేసే 60 కిలోల అల్యూమినియం కరెంటు వైరును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>**

1) తూర్పు గోదావరి, సామర్ల కోటకు చెందిన కొండేపూడి సాయి (25)
2) తూర్పు గోదావరి, సామర్ల కోటకు చెందిన గాట ప్రసన్న కుమార్ అలియాస్ బుజ్జి (24)
3) విజయవాడ, చిట్టినగర్‌కు చెందిన పిల్ల శివ అలియాస్ అశోక్ (25)

విచారణలో..పై ముగ్గురు నిందితులు స్నేహితులు కరెంటు పనిచేస్తారు చిన్న తనం నుండి చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలని వీరు పనిచేస్తున్న ఈడుపుగల్లు, విజయస్పినింగ్ మిల్లు వద్ద ఉన్నటువంటి అల్యూమినియం కరెంటు వైరును ది.21.11.2017వ తేది తెల్లవారు జామున వీరు ముగ్గురు కలసి 60 కేజీల వైరును దొంగలించినారు. దొంగిలించిన అల్యూమినియం కరెంట్ వైరును పటమట, ఆటోనగర్‌లో అమ్ముకుని వాటిద్వారా వచ్చే నగదుతో వారి వ్యసనాలను తీర్చు కోవచ్చు అనుకున్నారు.

ఈ నేపథ్యంలో కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాతనేరస్తులు మరియు అనుమానిత వ్యక్తులపైన నిఘాపెట్టగా ఈ క్రమంలో పటమట, ఆటోనగర్ వద్ద దొంగిలించిన అల్యూమినియం కరెంటు వైరును అమ్ముటకు ప్రయత్నిస్తుండగా సి.సి.ఎస్ పోలీసువారికి రాబడిన సమాచారం మేరకు ఈ ముగ్గురు నిందితులను ది.24.11.17న అదుపులోకి తీసుకుని, వారి వద్దనుండి రూ.9 వేలు విలువ చేసే 60 కిలోల అల్యూమినియం కరెంటు వైరును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --